రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

ప్రకాశం
జిల్లా వార్తలు

ఆదివారం | 26-4-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 656 పేజీలు: 2 వెల : రూ.2




**వలేటివారిపాలెం/లింగసముద్రం, ఏప్రిల్ 25 (జాతీయ వార్త):** ఇరాన్-ఇజ్రాయెల్, అమెరికా యుద్ధ ప్రభావం ప్రస్తుతం డీజిల్‌పై పడింది. కందుకూరు నియోజకవర్గంలో పెట్రోల్ బంకుల్లో డీజిల్ నిల్వలు నిండుకుంటున్నాయి. ఇదేసమయంలో ఆయిల్ కంపెనీలు బంకులకు డీజిల్ సరఫరాను తగ్గించాయి. దీంతో పెట్రోలు బంకులు. ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. యుద్ధం వలన అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు అమాంతం పెరిగిపోవడంతో ఆయిల్ కంపెనీలు నిల్వలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే డీజిల్ కొరత కారణంగా వలేటివారిపాలెం మండలంలో  నోస్టాక్ బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ పరిస్థితి రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం  ఉందని అంటున్నారు బంకులలో రెండు రోజుల నుంచి అమ్మకాలు నిలిచిపోయాయి. తమకు డీజిల్ సరఫరా కావడం లేదని బంకుల యజమానులు చెప్తున్నారు. లారీల యజమానులు డీజిల్ కోసం పలుప్రాంతాలకు వెళ్లి అక్కడా లేదని చెప్పటంతో తిరిగి వస్తున్నారు. నియోజకవర్గంలో కొందరు రైతులు డీజిల్ ఇంజన్లు ఏర్పాటు చేసుకొని పంటలు సాగుచేస్తున్నారు. ఎక్కడా డీజిల్ లేకపోవడంతో క్యాన్లను తీసుకొని బంకుల చుట్టూ తిరుగుతున్నారు. పెట్రోల్ కూడా పలు బంకులలో పూర్తిస్థాయిలో లేదు. అత్యవసరం పనిపై ఎక్కడికైన వెళ్లాల్సిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే డీజిల్ కొరత లేకుండా చూస్తామని, ఆందోళన చెందాల్సిన పని లేదని అధికారులు చెబుతున్నారు.

# డీజిల్.. నో స్టాక్!

- కందుకూరు నియోజకవర్గంలో బంకుల్లో డీజిల్ కొరత
- రెండు రోజుల నుంచి మూతపడుతున్న బంకులు
- డీజిల్ ట్యాంకు వచ్చిన వెంటనే బంకుల వద్ద వాహనాలు బారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనచోదకులు, రైతులు





## ప్రకాశం



# నేటి నుంచి వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

**ఉలవపాడు, ఏప్రిల్ 25 (జాతీయ వార్త):** మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామంలో వేంచేసియున్న వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి మే 6 వరకు జరుగుతాయని దేవస్థానం నిర్వహణ అధికారి కె.సుదీష్ చంద్రారెడ్డి తెలిపారు.



బ్రహ్మోత్సవాలు భాగంగా భాగంగా మే 3న సాయంత్రం 6 గంటలకు నూతన రథంతో శ్రీ స్వామివారి రథోత్సవం జరుగుతుందన్నారు. అలాగే మే 1 సాయంత్రం ఐదు గంటలకు నూతన రథం ట్రయల్ రన్ నిర్వహిస్తామన్నారు. స్వామివారి నూతన రథం ట్రయల్ రన్ జరుపునప్పుడు స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# కొండపి సీఐగా రమణయ్య



**జరుగుమల్లి, ఏప్రిల్ 24 (జాతీయ వార్త):** కొండపి సీఐగా వైవీ రమణయ్యను నియమించారు. ఇంతకాలం ఇక్కడ సేవలు అందించిన సోమశేఖర్ బాపట్ల జిల్లా చీరాలకి బదిలీ కావడంతో ఇక్కడ ఖాళీ ఏర్ప డింది. దీంతో పోలీసు అధికారులు కొండపి సీఐగా రమణయ్య నియ మించారు. రమణయ్య గతంలో కొండపి, టంగుటూరు, సింగరాయకొండ ఎస్సైగా సేవలు అందించారు.

# చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

**కందుకూరు, ఏప్రిల్ 25 (జాతీయ వార్త):** పట్టణంలోని హోటళు , లాడ్జిల యజమానులతో కందుకూరు సిఐ షేక్ అన్వర్ భాషా, కందుకూరు పట్టణ ఎస్సై పులి శివ నాగరాజు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఐ అన్వర్ భాష మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు నిమిత్తం రూములు ఇవ్వరాదని, ఒకవేళ అలాంటి పనులు చేసే వారిని గుర్తించినట్లయితే పోలీసులకి సమాచారం ఇవ్వాలని, ఎటువంటి గుర్తింపు కార్డు లేకుండా రూమ్‌లు ఇవ్వరాదని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు వచ్చినట్లయితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. మద్యం సేవించుటకు, వ్యభిచారం నిర్వహించుకొనుటకు, పేకాటలు ఆడుకొనుటకు, బెట్టింగ్‌లకు ఎట్టి పరిస్థితులలో రూము ఇవ్వకూడదన్నారు. ప్రతిరోజు హోటల్లో ఉండే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందజేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన యజమానులపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కందుకూరు పట్టణ ఎస్ఐ మాట్లాడుతూ నేర నియంత్రణకు హోటళ్లు, లాడ్జిల యజమానులు సహకరించాలని కోరారు.



## నాలుగు లేబర్ కోడ్‌లు..

# రద్దు చేసే వరకు పోరాడుదాం

* ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్
* మే డే పోస్టర్ ఆవిష్కరణ

**సింగరాయకొండ, ఏప్రిల్ 25 (జాతీయ వార్త):** 140వ మేడే ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంలోని ఫాసిస్టు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏప్రిల్ 1నుంచి అమలు చేస్తున్న కార్మికుల హక్కులు హరించి వేసే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసేంత వరకు పోరాటాన్ని కొనసాగించాలని ఐయఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఆర్.మోహన్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శనివారం సింగరాయకొండ మండల కేంద్రంలో కామ్రేడ్ దేవినేని మల్లికార్జున్, బాలిరెడ్డిల స్థూపం వద్ద ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో 140వ మే డే పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా హాజరైన కార్మికులను ఉద్దేశించి కామ్రేడ్ ఆర్.మోహన్ మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు 74 సంవత్సరాల క్రితం కార్మిక వర్గం బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఎదిరించి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను స్వదేశీ ఫాసిస్ట్ బిజెపి పాలకులు రద్దు చేశారన్నారు. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు అమలులోకి తీసుకువచ్చారన్నారు. ఈ కోడ్‌ల వల్ల కార్మికులు సంఖ్య 300 మంది కంటే తక్కువగా ఉన్న చోట యాజమాన్యాలు కార్మికులను ఇష్టానుసారంగా తొలగించుకునే హక్కును కల్పించారని, రాష్ట్రాలలో ఉన్న వివిధ కార్మికుల సంక్షేమ బోర్డులను నిర్వీర్యం చేసి కేంద్ర ప్రభుత్వం తన గుప్పెట్లోకి తీసుకున్నదని, ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ పేరుతో శాశ్వత ఉద్యోగాలకు తిలోదకాలు ఇచ్చే విధానం అమలు చేస్తున్నదని ఆర్ మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు నాంచార్లు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు 11 సంక్షేమ పథకాల అమలు చేయాల్సి ఉండగా మూడు సంక్షేమ పథకాలు మాత్రమే అమలు చేస్తున్నట్లు జీవో జారీ చేశారన్నారు. ప్రమాద బీమాను అమలు చేయకుండా విస్మరించారని, ప్రమాద బీమాను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం (మిడ్ డే మీల్స్ ) కార్మికుల ఉపాధిపై దెబ్బకొడుతూ సెంట్రల్ కిచెన్ పేరుతో మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే విధానాన్ని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకొచ్చేందుకు సిద్ధమైందని, ఈ విధానాన్ని వెనక్కు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సీహెచ్ రంగారావు, మండల నాయకులు దత్తు, రాజయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మామిడికి మచ్చ తెగులు

* రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి
* శాస్త్రవేత్త డా.సందీప్ నాయక్



**ఉలవపాడు, ఏప్రిల్ 25 (జాతీయ వార్త):** మామిడిపంటకు మచ్చ తెగులు సోకకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అనంతరాజుపేట ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా. సందీప్ నాయక్ సూచించారు. శనివారం ఆయన స్థానిక ఉద్యాన శాఖ అధికారి విశాల్ తో కలిసి ఉలవపాడు, వీరేపల్లి, భీమవరం గ్రామాల్లో మామిడి తోటలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి కాయలు అన్ని ఊరేదశలో ఉన్నాయన్నారు. ఉద్యాన శాఖ సూచనల మేరకు మామిడికాయలకు కవర్లు తీసుకొని పెట్టడం వల్ల తెగుళ్లు, పండు ఈగ రాకుండా నివారించి, నాణ్యమైన దిగుబడిని పొందవచ్చునని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎండలు ఎక్కువగా ఉన్నందున కాయలు కోడిగుడ్డు దశలో ఉన్నట్లయితే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలన్నారు. సూక్ష్మధాతు మిశ్రమాన్ని పిచికారి చేయాలన్నారు. పండు ఈగ ఆశించకుండా ముందు జాగ్రత్తగా ఆకర్షించే ఎర బుట్టలను ఎకరానికి 8-10 చొప్పున అక్కడక్కడ చెట్టుకు వేలాడదీయాలన్నారు. ఆంత్రక్నోజ్ కాయ మచ్చ తెగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా కాయలు కోసే 30 రోజుల ముందు డైఫెన్కోనజోల్ అనే మందు 0.5 మి.లీ/ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలనీ రైతులకు సూచనలు చేశారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ఉలవపాడు మండలంలోని రైతు సేవా కేంద్రం 3లో ప్రకృతి వ్యవసాయంపైన శనివారం రైతు సేవా కేంద్రం సిబ్బందికి ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రెండవ రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి. విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు ఘన జీవామృతం, ద్రవ జీవామృతం తయారు చేసుకొని, తమ పంట పొలాలలో వాడి భూమిని సారవంతం చేసుకోవాలన్నారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించుకోవాలన్నారు. ఘన జీవామృతం తయారీకి కావలసిన పదార్ధములు 100 కేజీల ఆవుపేడ, 5 లీటర్ల గోమూత్రం, 2కేజీల బెల్లం, 2కేజీల శనగ పిండి, గుప్పెడు పుట్టమట్టి కలిపి ఉండలుగా చేసి 48 గంటల తరువాత భూమి లో చల్లితే, భూమి లో మేలు చేసే శిలీంద్రాల వృద్ధి జరిగి, నేల గుల్లబారి, పోషక విలువలు పెరిగి, వేరు వ్యవస్థ వృద్ధి చెంది, మొక్కలు ఏపుగా పెరిగి అధిక దిగుబడులు సాధించ వచ్చునన్నారు. కార్యక్రమంలో ఖీమీ రమేష్, అరుణ, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆదాయం రూ.13,51,021



వలేటివారిపాలెం, ఏప్రిల్ 25 (జాతీయ వార్త): అయ్యవారిపల్లి పంచాయతీలో వెలసిన మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారిని రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి వివిధ రూపాలలో ఈ శనివారం రూ.13,51,021 ఆదాయం వచ్చినట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

## స్వామిని దర్శించుకున్న కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

అయ్యవారిపల్లి పంచాయతీలో వెలసిన మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామిని కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి దర్శించుకున్నారు. ఆయన వెంట డిప్యూటీ కమిషనర్ ఎస్ చంద్రశేఖర్, వలేటివారిపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, సీనియర్ అడ్వకేట్ పెగడ శ్రీనివాసులు, పెగడ మోహన్ కుమార్ తదితరులు ఉన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546